విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మామిడి రైతుల కష్టానికి ఫలితం దక్కేనా?

విశాలాంధ్ర - ఉలవపాడు : మామిడికాయలు అంటే పెట్టింది పేరు ఉలవపాడు. మామిడి కాయలు అందులోను బంగినపల్లి మామిడిపండు అంటే ఎవరికైనా తినాలనిపించే భావన కలుగుతుంది. అయితే ఎప్పుడూ మార్కెట్లో అధిక ధర పలికే బంగినపల్లి మామిడిపండు ఈసారి ధర చాలా తక్కువగా ఉంది. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే ఎగుమతి దారులు సరిగా రాకపోవడం స్థానిక రైతులే మార్కెట్లో అమ్ముకోవడం ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలు రాలిన కాయలు తదితర కారణాలతో మామిడిపండు మరింత ప్రియంగా మారింది. ఎగుమతి చేసే అంత సరుకు అందించగలిగి నప్పటికీ రేట్లు, ట్రాన్సుపోర్టును దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తులా సాహసం చేయలేకపోతున్నారు. అయితే పచ్చిగా ఉన్నప్పుడే ఎక్కువ కాయలను కోసి హైదరాబాద్ బెంగళూరు వంటి ప్రాంతాలకు తరలించారు. ఇప్పుడిప్పుడే తొలి దశ కాయలు కోతలు వస్తున్నప్పటికీ ఆశాజనకమైన ధరలు పలక పోవడంతో రైతులు కూసింత నిరుత్సాహం కి గురవుతున్నారు. అదిలా ఉంటే బంగినపల్లి మామిడి పండు కన్నా ఇతర రకాలైన చెరుకు రసం, సువర్ణ రేఖ తీయమామిడి వంటి పలు రకాలపై ఎగుమతి దారులు ఆసక్తి చూపడంతో వాటి గిరాకీ కొంత బాగానే ఉంది. ముఖ్యంగా షుగర్ పేషెంట్ సైతం తినగలిగే మామిడి పండు అయినా ఇమామ్ పసంద్ రకంపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఎండలు బాగా ముదిరి ఇప్పుడిప్పుడే పడమట గాలి మొదలవడంతో మార్కెట్లోకి పండు కాయలు రావడం మొదల య్యాయి. ఉలవ పాడు కేంద్రంలో గల మామిడి కాయల మార్కెట్లో కొనుగోలు దారులు సందడి మొదలైంది. ఇది లాగే కొంత కాలం కొనసాగితే కొంత మేరకు లాభా లు ఆశించవచ్చని రైతు లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరింత ధరలు పెరిగే అవకాశం ఉంటే బాగుంటుందని ఆశతో ఎదురుచూస్తున్నారు.

వడదెబ్బ అవగాహన గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర - కావలి : వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం బస్టాండ్ ఆవరణలో వడదెబ్బ తగులకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలపై గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్సు సిబ్బంది, ప్రయాణికులు దూరప్రాంతాలకు ప్రయాణించే సమయంలో మంచినీటి సీసాను తమవెంట తీసుకు వెళ్లాలని, పలుచటి, వదులు దుస్తులు ధరించాలని అన్నారు. కావలి రెడ్ క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ వీధుల్లో అమ్మే రంగునీళ్ల, పానియాలు తాగకుండా, మజ్జిగ, పండ్లరసాలు, కొబ్బరినీళ్ల వంటి సహజపానియాలను సేవించాలని పేర్కొన్నారు. ఎండ సమయంలో అవసరమైతేనే వీధులలోకి గొడుగు గాని, టోపీ గాని ధరించి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యమ్ రమేష్ బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, రెడ్ క్రాస్ సభ్యులు ఏజె మల్లేశ్వరరావు, కార్మిక నాయకులు జి.విజయ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సోము వీర్రాజు నేడు కావలి రాక

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ఎంజీఆర్ కళ్యాణ మండపంలో బిజెపి అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం జరుగనుందని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టబోయిన బ్రహ్మానందం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, వాకాటి నారాయణరెడ్డి, సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, కర్నాటి ఆంజనేయ రెడ్డి, కాకు విజయలక్ష్మి, అంచిపాకు కమలా, నూతనంగా ఎన్నికైన జిల్లా ఇన్చార్జ్ కోలా ఆనంద్, బిఓటి సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ, మిడతల రమేష్ విచ్చేస్తున్నారు. నెల్లూరు జిల్లా నేతలు, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, పట్టణ ప్రముఖులు పాల్గొన నున్నారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో అనేక విషయాల మీద చర్చించి తీర్మానించి పార్టీ బలోపేతం కోసం జిల్లాలో జరుగు తున్న అవినీతి, అక్రమాలపై చార్జ్ షీట్లు ఏర్పాటు పై చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బాధ్యత కలిగిన నాయకులు అందరు కూడా పాల్గొనాలని ఆహ్వానిస్తున్నామన్నారు.

ఆడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా శాఖ నందు మే 21 జరిగిన మేనేజింగ్ కమిటీ సమావేశమున వైస్ ఛైర్మన్ గా దామిశెట్టి సుధీర్ నాయుడు ని మేనేజిం గ్ కమిటీ సభ్యులు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఛైర్మన్ పర్వ త రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు వైస్ ఛైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడుకిప్రత్యేక అభినందనలు తెలిపారు.

నాడు నేడు పనులు పరిశీలన

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న రెండో విడ త కార్యక్రమంలో భాగం గా మనబడి నాడు నేడు పనులను స్థానిక మండల అభివృద్ధి అధికారి పి ఐజాక్ ప్రవీణ్ తో కలిసి మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో రెండో విడత కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న మన బడి నాడు నేడు పనులు జూన్ 5 లోపల పూర్తి చేయాలన్నారు. అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు నిర్మాణం మినహా మిగిలిన అన్ని రకాల పనులు త్వరగా పూర్తి చేయా లన్నారు. నాడు నేడు పనులలో నాణ్యతను పాటిస్తూ త్వరతిగతిన పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలోని దళిత పాఠశాలలో ముఖ ద్వారం గేటును హ్యాండ్ వాష్ బేసిన్ తరగతి గదిలో వేసిన టైల్స్ ను పరిశీలించి నాణ్యమైన వస్తువులు వాడారని త్వరిత గతిన పూర్తి చేశారని ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హుస్సేనేని, పాఠశాల కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ పాల్గొన్నారు.

అశోక్ గజపతి రాజుని కలసిన బాలగురుస్వామి

విశాలాంధ్ర - కావలి : టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాలగురుస్వామి, విజయనగరం జిల్లా టీడీపీ నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు గంద్రేటి సత్యనారాయణ, గజపతి నగరం నియోజకవర్గ సాధికార కమిటీ సభ్యులు, జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నాల అప్పన్న, చీపురుపల్లి నియోజకవర్గం నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు గంద్రేటి బాలాజీ, తదితరులు మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు ని విజయనగరంలో వారి బంగ్లా లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విజయనగరం జిల్లా టీడీపీ కార్యాలయం లో విలేఖరుల సమావేశంలో బాలగురుస్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీ లకు చేసిన మోసాలు, నాయీ బ్రాహ్మణలకు అమలు చేయని ఉత్తుత్తి హామీలను ఎండగట్టి, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ని గెలిపించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేయడంలో తమవంతు శక్తికి మించి పోరాటం చేస్తామని ఘంటాపథంగా తెలిపారు. ఈ సమావేశంలో నెల్లిమర్ల నియోజకవర్గం సాధికార కమిటీ సభ్యులు, నెల్లిమర్ల మండల నాయీ బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కొవ్వాడ రామకృష్ణ, చీపురుపల్లి నియోజకవర్గం సాధికార కమిటీ సభ్యులు బెల్లన సత్యనారాయణ పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిశీలించిన కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు

విశాలాంధ్ర -వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం వేంపాడు పంచాయతీ పరిధిలోని భోగ్యం వారి పల్లి లో కాలనీ రోడ్డు సమస్య గురించి కాలనీ వాసులు ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కే తిరుపాలు దృష్టికి గత నెలలో తీసుకెళ్లారు. ఈ సమస్యపై ఆయన ఆదివారం కాలనీ వాసులను అడిగి పూర్తి వివరాలను సేకరించారు. స్థానికులు తెలిపిన ప్రకారం కొందరు రాజకీయ నాయకుల అండదండలతో కాలనీ రోడ్డుకు అడ్డంగా గోడ కట్టినట్లు తెలుస్తుందని ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి వెంకట రంగారావు, మేకపాటి మాల్యాద్రి నాయుడు, చల్లగాలి వెంకట్ మోహన్, లెక్కమనేని రాజేష్ నాయుడు, రామకృష్ణ, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, బి మహేష్ , శివారెడ్డి, మధుకృష్ణ, సంధి రెడ్డి అశోక్ చౌదరి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

కుడితిపల్లి లో మండల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర- మనుబోలు: మనుబో లు మండలం జట్ల కొండూరు పంచాయతీ కుడితిపల్లి గ్రామంలో మండల స్థాయి టోర్నమెంట్ ఆదివా రం జట్ల కొండూరు ఉప సర్పం చ్ ఆవుల తులసిరామ్ యాద వ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న స్థానిక మీడియాతో మాట్లాడు తూ వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తండ్రి రమణారెడ్డి పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించామని అన్నారు. ఈ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన జట్టుకు ఎన్.యస్.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మొదటి బహుమతి 15000 రూపాయలు అందిస్తామన్నారు. రన్నర్ చెట్టుకు 10000 ఆర్గనైజర్లు మురళి అందిస్తారని పేర్కొన్నారు. తనకు అండగా నిలు స్తున్న యువతకు తాను ఎప్పుడు తోడుగా నిలిచేందుకు కృషి చేస్తాన్నారు. మనుబోల్లో పరిశ్రమలు రాకకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సహకారంతో యువతకు ఉద్యోగాలు ఇప్పిచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. క్రీడాకారులు ఎలాంటి ఆటంకాలు లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటి విజయ వంతానికి కృషి చేయాలని కోరారు. మొదటి మ్యాచ్ లో చెర్లోపల్లి, కొండూరు జట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొన్నారు.



సంయుక్త సేవా సంస్థకు టివి బహూకరణ

విశాలాంధ్ర - కావలి: సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేక అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం కోసం అవసరమైన టివి ని సంస్థ సభ్యులు, విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు యమ్.అజిత్ ఆదివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత అజిత్ బాబు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా సురేంద్ర తలపెట్టిన నూతన కార్యక్రమానికి తన వంతుగా 43 ఇంచెల టీవిని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ నూతన కార్యక్రమం ద్వారా అనేక అంశాలపై టివి లో వీడియో రూపంలో అవగాహన కల్పిస్తూ ప్రజల్లోకి వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. సోమవారం సాయంత్రం మొదటి కార్యక్రమంగా కావలి పట్టణం శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణంలో ఉన్న వివిధ స్వచ్చంద సంస్థలు కూడా పాల్గొని మీ అమూల్యమైన సందేశంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్చందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, పి.వెంకట సాయి తేజ పాల్గొన్నారు.

'చదవడం మాకిష్టం'పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: గ్రంథాలయాలలో జరుగు తున్న వేసవి విజ్ఞాన శిక్షణా కార్యక్రమాలలో భాగంగా రాపూరు లోని గ్రంథాలయంలో 14వ రోజు గ్రంథాలయ ఇంచార్జీ అధికారి జె.ధనమ్మ ప్రత్యక్ష పర్యవేక్షణ లో చదవడం మాకిష్టం అనే అంశం పై అవగాహన కల్పించారు. ఇందులో పుస్తకాలు, వార్తాపత్రికలు చదవడం వల్ల ప్రతి విష యం తెలుసుకోవచ్చునని, గ్రంథాలయ అధికారి జె.ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సహాయకులు వేంకటేశ్వర్లు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

సి పెట్ డిప్లమో కోర్సులలో ప్రవేశంకు ఆన్‌లైను దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-రాపూరు: విజయవాడలోని భారత ప్రభుత్వ సంస్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్ ఇంజనీరింగ్ ఆఫ్ టెక్నాలజీ వారు 2023-2024విద్యా సంవ త్సరానికి గాను డిప్లమో, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమో కోర్సు లకు విద్యార్థుల నుంచి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ సిఐ పిఇటి.గౌ.ఇన్ ద్వారా ఆన్లైన్ విధానంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అసి స్టెంట్ టెక్నికల్ అధికారి శీను ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల విభజిగల డిప్లమో ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీ, డిప్లమో ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సు లకు పదవ తరగతి పాస్ అయి న వారు రెండు సంవత్సరాల వ్యవధిగల పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్, టెస్టింగ్ కోర్సుకు,బీఎస్సీ పాసై న వారు, ఫైనల్ ఇయర్ చదు వుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఎస్సీ ఎస్టి విద్యార్థులు 250 రూపాయలు, ఓబిసి, జనరల్ విద్యార్థులు 500 రూపాయలు ఆన్లైన్లో చెల్లించి ఈనెల 28 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 6300147965 అనే నంబరును సంప్రదించాలని ఆయన ప్రకటన లో తెలిపారు.

నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వంటేరు రావాల్సిందే

- వంటేరు రాక కోసం నియోజకవర్గ ప్రజల ఎదురుచూపు
- అధిష్టాన నిర్ణయంపై ఆధారపడి ఉన్న వంటేరు అభ్యర్థిత్వం

విశాలాంధ్ర - కావలి : రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఉదయగిరి నియోజకవర్గంలో రాజకీయం రోజు రోజుకు మారుతున్నాయి. నియోజకవర్గంలోని ప్రజలు కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణు గోపాల్ రెడ్డి రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఆయన వస్తేనే ఉదయగిరి నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ వ్యతిరేకతకు దోహదపడిన కారణంగా ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా ఉదయగిరి నియోజకవర్గం అగమ్యగోచరంగా మారింది. ప్రతి గ్రామంలోనూ రెండు, మూడు వర్గాలుగా పార్టీ శ్రేణులు మారి ఎవరి కి వారే యమునా తీరే అన్న రీతిలో వ్యవహ రిస్తున్నారు. ఆ రెండు, మూడు వర్గాలను కలుపుకొని పోయి నియో జక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి అంటే వంటేరు వేణుగోపాల్ రెడ్డి రావాల్సిందేనని నియోజకవర్గ ప్రజలు ముక్త కంఠంతో కోరుకుం టున్నారు. ఏది ఏమైనా పార్టీ అధిష్టానం ఉదయగిరి నియో జక వర్గ ఇన్చార్జి పై ఓ నిర్ణయం తీసుకోకుంటే పార్టీ నష్ట పోయే అవకాశం ఎంతైనా ఉందని ప్రజలు, పలువురు విశ్లేషకులు తెలుపుతున్నారు.

పలు కార్యక్రమాల్లో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణ 31వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మెతుకూరు వెంగయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు. అనంతరం దగదర్తి గ్రామానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పీర్ భాష తమ్ముడు ఇస్మాయిల్ కుమారుని వివాహం ఆదివారం ముదివర్తి గ్రామంలో జరుగుతున్న సందర్భంగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదర సోదరీమణులతో కాసేపు సరదాగా మాట్లాడారు. అనంతరం నెల్లూరులో జరుగుతున్న ఆత్మీయ ఆర్యవైశ్య సమ్మేళనం కార్యక్రమానికి కావలి నుండి బయలుదేరిన ఆర్యవైశ్య ముఖ్య నాయకులతో కలిసి ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గొర్రెపాటి శోభన్, కాంద్రా భాస్కర్, కొండపనాయుడు, కూరపాటి మాల్యాద్రి, కూరపాటి రమేష్, దశరథరామయ్య, స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని నేలటూరు పంచాయతీ చెందిన వైసిపి కార్య కర్తలు టిడిపిలో చేరినట్టు పార్టీ మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్ ఆదివారం విలేక రులకు తెలిపారు. నేలటూరు గ్రామానికి చెందిన నూకన రవీంద్ర, నూకన అరుణ్ కుమార్‌లు వైసిపిని విడి టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారని ఆయన తెలిపారు. వైసిపి విధానాలు నచ్చకనే తాము టిడిపిలో చేరామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు ముద్రెడ్డి, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబు పాల్గొన్నారు.

తలకిందులుగా తపస్సు చేసినా వైసిపి గెలిచే పరిస్థితి లేదు: టిడిపి

విశాలాంధ్ర - కావలి: తలకిందులుగా తపస్సు చేసిన వైసిపి గెలిచే పరిస్తితి లేదని, ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందని కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు విమర్శించారు. ఆదివారం ఆయన నివాసంలో మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలు సమాధులతో పోల్చాడని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మను శనివారం పట్టణంలో వైసిపి శ్రేణులు దగ్ధం చేయడం పై ఆయన మండిపడ్డాడు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ సెంటు భూమి చాలదని చెప్పిన చంద్రబాబు వ్యాఖ్యలను వక్రీకరించి వైసిపి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుంది అన్నారు. ప్రస్తుతం కావలి ఎమ్మెల్యే నుండి ఎవ్వరూ గెలిచే పరిస్తితి లేదని, ఎదో కుంటి సాకుగా ర్యాలి నిర్వహించి ప్రజల్లో సానుభూతి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా వైసిపి గెలిచే పనే లేదని, ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారని తెలిపారు. అమరావతి ని స్మశానం, ఎడారితో పోల్చిన మంత్రులను ఏమి చేయాలని ఈ సందర్భంగా ప్రశ్నించారు.

నగర ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్‌ని అదుపులోకి తీసుకోవాలి: ఎస్‌కే మాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగర ఎమ్మెల్యే అనీల్ కుమార్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్లను అదుపులోకి తీసుకొని విచారించాలని ఆర్‌పిఐ నెల్లూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే మాబు డిమాండ్ చేశారు. గాంధీ బొమ్మ సెంటర్లోని ఆర్ పి ఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ కే మాబు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో అనిల్ కుమార్ యాదవ్ రూప్ కుమార్ యాదవ్ లు అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. కోట్లు రూపాయలు దోచుకునే నేపథ్యంలో మనస్పర్థలు వచ్చి ఒకరేమో ఇంటర్నేషనల్ లెవల్లో దోచుకున్నారని, ఇంకొకరేమో నేను నోరు తెరిస్తే అడ్రస్ ఉండదని మాట్లాడడంలోనే వాళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ స్థాయిలో దోచుకున్నారో అర్థం అవుతుందని అన్నారు. వీరిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించి ప్రజల సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అనిల్, రూప్ల రహస్యాలు, అవినీతి దోపిడీల మీద కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. వీళ్లిద్దరి అవినీతి వీళ్ల అనుచరులు ప్రాణాలు కోల్పోయే స్థాయికి చేరడం దారుణమన్నారు. వీళ్లేమో కోట్లు దోచుకుంటుండగా వీళ్ళ అనుచరులకు మాత్రం కుట్లు మిగులుతున్నాయని దుయ్యబట్టారు. ఇప్పటికైనా మీరు అను చరులుగా ఉండడం మానేసి నాయకులుగా ప్రశ్నించడం నేర్చుకోవాలని మాబు హితవు పలికా రు. అనిల్ కుమార్, రూప్ కుమార్ అనుచరుల మీద ఇకనుంచి ఎవరి మీద ఎవరు దాడులు చేసుకున్నా వీరిద్దరిని ఏ వన్ నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతల దాడులు కొట్లాటలతో నగర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి ఆరి కొండ సురేష్ జిల్లా ప్రచార కార్యదర్శి దాసరి రత్నం ఆర్‌వైఎఫ్‌వై యువజన నాయకులు ఎస్కే ముజీబ్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - కావలి : మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చని పోయి 32 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆయన చేసిన సేవలు యావత్ భారతదేశం మరచిపోని జ్ఞాపకాలు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి శాసన పరమైన గొప్ప మార్పులు తీసుకు రావడానికి నాంది పలికారన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉండాలని ఓటు హక్కును కల్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అన్నారు. రాజ్యాంగ హోదా కల్పించడం ద్వారా పంచాయతీరాజ్ సంస్థను బలోపేతం చేయడం, గ్రామాల స్వయం పోషకత్వం కోసం కేంద్రం నుంచి గ్రామాలకు నేరుగా నిదులు ఇవ్వాలని రాజ్యాంగ హెూదా కల్పించడం, పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయటం కోసం నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకొచ్చిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఆయన ఆశయాల కోసం మనందరం సమిష్టిగా కృషి చేయాలని, ఆయన కన్న కలలను మనందరం సాకారం చేసి దేశాన్ని ముందుకు తీసుకెళ్లటానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి చింతాల వెంకట్రావు, పీసీసీ అధికార ప్రతినిధి ఎల్.సురేష్ బాబు, శ్రీనివాస్, యువజన నాయకులు ప్రేమ్ కుమార్, మానస, వాసు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఏపీ ఎన్‌జీవోస్ నాయకుల దృష్టికి ఎంఎల్‌హెచ్‌పీల సమస్యలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆయుష్మాన్ భారత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్ష కార్యదర్శులు పి.రామారావు, యన్ జీ భాను మహేష్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఏపీ యన్‌జీఓ భవనంలో రాష్ట్ర ఏపీ యన్‌జీఓ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కేవీ శివారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం యంయల్ హెచ్ పీ ల సమస్యలు రాష్ట్ర ఏపీయన్‌జీఓ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల దృష్టికి తీసుకున్నారు. జీతాల పెంపు, ఇన్సెంటివ్ నెలనెలా ఇవ్వాలని, రెగ్యులరైజేషన్ చేయించాలని మొదలగు సమస్యల గురించి రాష్ట్ర కార్య వర్గానికి విన్నవించారు. వారు అందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షరీఫ్, ఏపీ యన్‌జీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఉల్లి కృష్ణా, ఈశ్వర్,శరత్ బాబు, శ్రీనివాసులు, మన్నేపల్లి పెంచలరావు, కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు యల్‌హెచ్‌పీ, సీహెచ్‌ఓ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ శ్రావణి, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండల కేంద్రం అయిన వలేటివారిపాలెం బస్టాండ్ సెంటర్లో శనివారం జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుక లను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్‌లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడిపి అధ్యక్షు లు కాకుమాని ఆంజనేయులు , సీనియర్ టీడిపి నాయకులు గుత్తా కొండయ్య, టీడిపి యువ నాయకులు యలమందల మహేష్ , ఎండ్లూ రి అంజయ్య , సాదు చెన్నకేశవలు, రూపినేని వెంకటేశ్వర్లు, సాల్మన్ , లక్ష్మణ్ , దిలీప్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దారు సాయికృష్ణకు కార్టూనిస్టు అవార్డ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు భాషలో నూరు సంవత్సరాల క్రితం మొట్టమొదటి కార్టూను గీసిన కార్టూనిస్ట్ తలిశెట్టి రామారావు జయంతిని పురస్కరిం చుకుని, అత్యంత ప్రాచుర్యం పొందిన హాస్యానందం మాస పత్రిక ఎడిటర్ రాము, తెలంగాణ ప్రభుత్వ సలహా దారులు కెవి రమణాచారి, ప్రముఖ సినీ నటులు తనికెళ్ళ భరణి ఆశీస్సులతో 2010 సంవత్సరం నుండి కార్టూన్ పోటీలు నిర్వహిస్తు న్నారు. అదే కార్యక్రమంలో ఆంధ్రప్రభ, ఆంధ్ర జ్యోతి దిన పత్రిక లో కార్టూనిస్టుగాను, ఇలస్ట్రేటర్ , సామాజిక కార్య సేవా తత్పరునిగా పేరుపొంది, పలు విదేశ పత్రికలు సందర్శించి కీర్తి శేషులైన శేఖర్ పేరు మీద, ప్రముఖ చిత్రకారులు, సినీ దర్శకులైన బాపు పేరున కార్టూన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో 2023 సంవత్సరానికి ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్ జ్ఞాపకార్థం ఇచ్చే శేఖర్ అవార్డు ఇందుకూరుపేట కి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ సాయికృష్ణ పొన్నగంటికి లభించింది. సాయికృష్ణ పొన్నగంటి నెల్లూరు జిల్లా రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహశీల్దారు గా పనిచేస్తున్నారు. నెల్లూరు వాసి ప్రముఖ కార్టూనిస్ట్ మోపూరు రామ్ శేషు కి విశిష్ట బహుమతి లభించింది. మే 20 న హైదరాబాద్, రవీంద్రభారతి కళావేదికలో జరిగిన కార్యక్రమంలో వీరికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారుకే, వి రమణాచారి చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించారు.

నూకవరం లో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి..'

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: కందుకూ రు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో వలేటివారిపాలెం మండలం నూకవరం గ్రామంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, క్లస్టర్ ఇంచార్జ్ ఘట్టమనేని లక్ష్మీనరసింహం, మండల తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, నల్లమోతు రవీంద్ర, దాచర్ల బాలకృష్ణ, దాచర్ల హరిబాబు, ఇంటూరి మహేష్, గాయం రవి, బద్దిపూడి ఇసాక్, దావీదు, సుధాకర్, ప్రసాద్, అత్యాల ఏసోబు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం రూ.9,31,313

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కలు తీర్చుకొన్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థా నంకు వచ్చిన ఆదాయం 9,31,313 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వా హణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ.7,450, కుంకుమార్చన ద్వారా రూ.31,440, తలనీలాలద్వారా రూ.61,825 , వాహన పూజల ద్వారా రూ.4,700, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 2,96,900 ఆదాయం లభించింది. స్థల పురాణం ద్వారా రూ.660, రూము అద్దెలు ద్వారా రూ. 27,250, కవర్లు ద్వారా రూ.9,300, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.1,99,500, అన్న ప్రసాదాల ద్వారా రూ.2,54,288 , వివాహాల ద్వారా రూ.4,000, ఇతర విరాళాల ద్వారా రూ. 34,000 మొత్తం 9,31,313 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

పిడూరు క్రికెట్ టోర్నమెంట్లో విజేత కొమ్మలపూడి జట్టు

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం పిడూరులో గత పది రోజులుగా మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలో ఆదివారం జరిగి న ఫైనల్ మ్యాచ్లో కొమ్మలపూడి జట్టు పిడూరు జట్టు తలపడ్డాయి. ఈ పోటీలో కొమ్మలపూడి జట్టు ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు రవితేజ రెడ్డి మాట్లాడుతూ విజయం సాధించిన కొమ్మలపూడి జట్టుకు రనర్గా నిలిచిన పిడూరు జట్టుకు అభినందనలు తెలిపారు. గెలుపోవటములు సహజమని ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. ఎలాంటి ఆటంకాలు జరగకుండా విజయవంతంగా టోర్నమెంట్ నడిపినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్లు తమ గ్రామంలో ప్రతి ఏటా జరిపేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆయన చేతులు మీదుగా మొదటి బహుమతి 15000 రూపాయలు కొమ్మలపూడి జట్టు కెప్టెన్ ప్రశాంత్ కు అందించారు .అదేవిధంగా రనర్గా నిలిచిన పిడూరు జట్టుకు కృష్ణారెడ్డి చేతుల మీదుగా పదివేల రూపాయలు అందించారు. అదేవిధంగా బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్, కళ్యాణ్ రెడ్డి ,శివారెడ్డి, వేణు, వినయ్ ,సాయి పాల్గొన్నారు.

వాణిజ్య భవనాల యూజర్ చార్జీలు క్రమం తప్పకుండా చెల్లించాలి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని వాణిజ్య భవనాలు యూజర్ చార్జీ లను క్రమం తప్పకుండా చెల్లిం చాలని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. స్థానిక మినీ బైపాస్ లోని డి.ఎస్.ఆర్ గెస్ట్ ఇన్, విశాల్ మార్ట్, స్టోన్ హౌస్ పేటలోని పాండు రంగ అన్నదాన సమాజం, సుమంగళి కల్యాణ మండపం, పొదలకూరు రోడ్డు లోని నెల్లూరు క్లబ్ లను కమిషనర్ శనివారం సాయంత్రం సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన పన్ను లు బకాయిలు లేకుండా చెల్లించాలని, పన్ను బకయిదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం స్థానిక మన్సూర్ నగర్, మెక్లిన్స్ రోడ్ ప్రాంతంలో కాలువను ఆక్రమించి ఇంటి నిర్మాణాన్ని చేపట్టిన ఫిర్యాదును కోర్టు సూచనల మేరకు కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలిం చారు. పదిహేను రోజుల గడువులోపు అక్రమ నిర్మాణాన్ని స్వచ్ఛందంగా తొలగించాలని, లేకుంటే కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణాలను తొలగిస్తామని కమిషనర్ స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో ఈరోజు 44 మంది విద్యార్థు లు పాల్గొన్నారు. ముందు వీరితో పుస్తక పఠనం చేయించారు. అనంతరం గత వారం రోజులుగా జరిగిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విజేతలకు మొత్తం150 బహుమతులు అంద జేశారు. ఈ రోజు జరిగిన ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, సామాజిక ఆరోగ్య కేంద్రం పిల్లల వైద్య నిపుణులు మద్దెల సతీష్ విచ్చేశారు. ముందు కార్యదర్శి వేసవి శిక్షణా తరగతుల గురించి మాట్లాడుతూ మన జిల్లాలో గ్రంథాలయ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు గ్రంథాలయానికి వస్తున్నారని, చదువుతో పాటు మీలో దాగి ఉండే సృజనాత్మక శక్తి వెలికి తీసేందుకు ఈ తరగ తులు బాగా ఉపయోగపడతాయాని మీ గ్రామంలో ఎక్కువ మంది పిల్లలే గ్రంథాల యానికి వస్తున్నారని, ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉండాలని మీకు 50 రూపా యలకే సభ్యత్వం ఇస్తారని గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి వివరించారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ సతీష్ మాట్లాడుతూ సహజంగా పిల్లల వైద్యులు కనుక వారిని ఉత్తేజ పరుస్తూ వారికి చదువు ప్రాధాన్యత, చదువుతో సమాజంలో ఎలాంటి విలువలతో బతక గలమో, గ్రంథా లయాన్ని ఉపయోగించుకుంటే కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థులకు చక్కటి సందేశాన్ని అందించారు. ఈ ఆదివారం గ్రంథాలయంలో మీతో గడపటం చాలా ఆనందంగా ఉందని చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని గ్రంథాలయానికి చెస్,క్యారమ్స్ కు సంబం ధించిన ఆట వస్తువుల అందిస్తామన్నారు. ఈరోజు అందించిన బహుమతులు అన్నీ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కోటిరెడ్డి సుచరిత అందించారు. చివరిగా పిల్లలకు డాక్టర్ సతీష్ 50 మంది విద్యార్థులకు చల్లటి లస్సి బిస్కెట్ ప్యాకెట్లు తెప్పించి ఇచ్చి విద్యార్థులను ఆనందపరిచారు.

హాజీపై దాడిని ఖండిస్తున్నాం:ఆదిత్య సాయి

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు నగరంలో బారకాసు సెంటర్ వద్ద వైఎస్ఆర్ఎస్‌యు విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్, అబ్దుల్ హాజీసా శుక్రవారం జరిగిన దాడిలో గాయపడిన హాజీని ఏపీ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆదిత్య సాయి అపోలో హాస్పిటల్లో ఆదివారం పరామర్శించి త్వరగా కోలు కోవాలన్నారు.

నెల్లూరులో జనసేన పటిష్టానికి చర్యలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ముఖ్య నాయకులతో హైదరాబా దులో జనసేన సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టానికి అంద రు నాయకులు కలిసి పని చేయాలని రానున్న రోజుల్లో జనసేనని నెల్లూరు జిల్లాలో విస్తృతంగా క్షేత్ర స్థాయిలో జాతీయ మీడియా అధ్యక్షుడు అజయ్, నాగబాబు పర్యటించి బలపరుస్తారన్నారు. నెల్లూరు జిల్లా తన సొంత జిల్లా వంటిది ఈ సారి నెల్లూరు జిల్లాలో పార్టీ సొంత కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంతో బలం కలిగిన నెల్లూరు జిల్లాలో జనసేనని పటిష్టం చేసే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వచ్చే నెలలో జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా పది నియోజవర్గ వర్గాల వారీగా సమీక్ష సమావేశం నెల్లూరులో నిర్వాహిస్తామన్నారు.

వారంటీర్లకు ఘన సన్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సీయం జగనన్న ప్రజా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ సచి వాలయం వ్యవస్థలో ముఖ్య భూమి క పోషిస్తున్న వారంటీర్లను ఘనం గా సన్మానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 17వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ఆకుతోట 2వ సచివాలయంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి 17వ డివిజన్లోని 1, 2, 3, సచి వాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్ల ను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న వాలంటీర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి భవిష్యత్తు కల్పిస్తారని సన్మానం సందర్భంగా విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి వ్యాఖ్యానించారు. 17వ డివిజన్లోని సచివాలయాల్లో వాలంటీర్లుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు పాముల రమణయ్య, పాసిం శ్రీనివాసులు, డాక్టర్ పేనేటి సునీల్, పాసిం తిరుపతి స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సుభద్రమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర -వరికుంటపాడు: ఉదయగిరి నియోజక వర్గం సీనియర్ నాయకులు చంద్రా ఉమామహేశ్వర రావు తల్లి చంద్ర సుభద్రమ్మ వారి స్వగ్రామమైన పాములూరు పల్లిలో గత రెండు వారాల క్రితం మృతి చెందారు. సోమవారం ఉత్తర క్రియల సందర్భంగా సుభద్రమ్మ కుటుంబ సభ్యులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, కనిగిరి మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, తదితర నాయకులు కుటుంబ సభ్యు లను పరామర్శించి ఉత్తర క్రియల్లో పాల్గొనేందుకు హాజరుకా నున్నారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొని సుభద్రమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరేలా ప్రార్థిం చాలన్నారు.

సేవా భారతి ఆధ్వర్యంలో వైద్యసేవలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్థానిక కోటమిట్ట రోడ్డు, శ్రీకృష్ణ దేవ రాయ సెంటర్ శాఖలో ఆదివారం, సేవా భారతి ఆధ్వ ర్యంలో నిరుపేదలకు ఉచిత వైద్య సేవలందించారు. రోగుల ను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొత్తం 45 మంది రోగులకు వైద్య సేవ లను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కనగ లూరు స్వామి మాట్లాడుతూ సేవా భారతి ఆధ్వర్యంలో సుమారు ఏడు సంవత్సరాల నుంచి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కోటమిట్ట, కామాటి వీధి, కుక్కలగుంట, విజ్ఞేశ్వరపురం, ఆనం వెంకట రెడ్డి నగర్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తమ వైద్య శిబిరానికి ప్రజలు వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. తాము నిర్వహించే ఈ వైద్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే సేవా భారతి ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కావేరిపాకం పెరుమాళ్, పంచేటి బాల, రాజా పాల్గొన్నారు.

సీపీఐ నగర నాయకులు సూరిశెట్టి నాగేంద్ర మృతి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: సీపీఐ నెల్లూరు నగర నాయకులు సూరిశెట్టి నాగేంద్ర (మార్కెట్ నాగేంద్ర) ఆదివారం ఉదయం చెన్నైలో మరణిం చారు. ఇటీవల కొంతకాలం గా ఆయన అనారోగ్యంతో చెన్నైలోని ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందు తూ ఆదివారం తుది శ్వాస విడిచారు వారి అంత్య క్రియలు22 తేదీ ,సోమవారం ఉదయం 9 గంట లకు, కరెంట్ ఆఫీసు సెంటర్ , రిత్విక్ ఎనక్లేవ్‌లోని వారి ఇంటివద్ద నిర్వహిస్తారు. నాగేంద్ర మృతి పట్ల పార్టీకి తీరని లోటు అని 2009వ సంవత్సరం నుంచి ఆయన పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని ముఖ్యంగా ప్రస్తుతం ఏపీ కూరగాయల మార్కెట్ శాఖ, ఆకుకూరల వ్యాపారస్తుల సంఘం నాయకుడిగా నెల్లూరు నగ ర సమితి సభ్యుడుగా నాగేంద్ర పనిచేస్తున్నారు. నాగేంద్ర మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యు లు అరిగెల నాగేంద్ర సాయి, జిల్లా సమితి సభ్యులు నాగేంద్ర, ఆదినారాయణ, తదితరులు తమప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేంకర్మ రాష్ట్రానికి..'

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో వలేటి వారి పాలెం మండలం సమీరపాలెం పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, క్లస్టర్ ఇన్చార్జి కాకుమాని హర్ష, సర్పంచ్,యూనిట్ ఇన్చార్జి నవులూరి రాజా రమేష్, మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం, నాయకులు నలమోతు రవీంద్రబాబు, తోకల నరసింహం, దామా రమేష్, జడ రవీంద్రబాబు, జడ విజయ్ కుమార్, ఎండ్లూరి ప్రసాద్, దార్ల సంజీవ, జయరావు, బాలయ్య, కృపారావు, రాజ్ కుమార్, ప్రేమ్ కోటి, ఎండ్లూరి భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగాఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపం లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, పోలిట్బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, ఫరూక్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు మొదట గా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ ప్రారంభ ప్రసంగం చేశారు. టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి సభా అధ్యక్షత వహించారు. నందమూరి తారకరామారావు జీవిత విశేషాలను స్క్రీన్ పై ప్రదర్శించారు. ఆయనకు నృత్య స్వర నీరాజనాలు అందించారు. అనంతరం కొన్ని రంగాల వారికి ఎన్టీఆర్ గౌరవ పురస్కారాలు అందించారు. విశిష్ట అతిథులను సన్మానించారు. మహనుభావుడి జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. తెలుగువారి ఆత్మ గౌరవం ఇన్నేళ్ళు పదిలంగా ఉందంటే అందుకు కారణం స్వర్గీయ నందమూరి తారక రామారావు..మద్రాసీలు అని పిలువబడే మనకి తెలుగువారిగా గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్.సినీ రంగం లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా ఎన్నో సంస్కరణలు తెచ్చారు. రికార్డులు తిరగరాశారు.ప్రజలే దేవుళ్ళు సమా జమే దేవయలం అన్న నినాదం తో తెలుగుదేశం పార్టీ నీ స్థాపించి పేదలకు అండగా నిలిచారు. పేద ప్రజల గుండెల్లో చిరకాల స్థానం సంపాదించు కున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, మాజీ మంత్రి తాళ్ళపాక రమేష్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాసిమ్ సునీల్ కుమార్, కురుగొండ్ల రామక్రిష్ణ, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాలెపాటి సుబ్బా నాయుడు, కొమ్మి లక్ష్మి నాయుడు, కంభం విజయరామి రెడ్డి, తాళ్ళపాక అనురాధ, జెడ్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర- ఉదయగిరి: మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి స్థానిక నియోజ కవర్గ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం పిసిసి సభ్యులు నియోజక వర్గ ఇన్ చార్జ్ దుద్దుకూరు రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మరణానంతరం అతి పిన్న వయసులో దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టారన్నారు. ఆయన దేశంలో అన్ని రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారన్నారు వాటిలో ముఖ్య మైంది ఐటి రంగం, పంచాయత్ రాజ్ వ్యవస్థలకు పెద్ద పీట వేసి దేశ ప్రజలకు పాలన దగ్గర చేశారన్నారు. యువకులకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువకులను రాజకీయంగా ప్రోత్సహిం చారన్నారు. దేశంలో నాలుగు అంచల విధానం ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమం పరుగులు పెట్టించారన్నారు. 1991 మే 21న తమిళనాడులో ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్న రాజీవ్ గాంధీ ఓ ఉగ్రవాద సంస్థ అమర్చిన బాంబు పేలుడు కారణం గా అసువులు బాసారన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి దేశానికి దేశ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సీతారాం పురం మండల అధ్యక్షులు బకీరు హజరత్ అయ్యా, కానాల హజరతయ్య, కాంగ్రెస్ నాయకులు నర్సింహులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు కాంగ్రెస్ నాయ కుల ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాభవన్లో రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్ష కమిటీ ఛైర్మన్ చేవూరు దేవకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చేవూరు దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మన భారతదేశానికి చేసిన సేవలు మరవలేనివని గుర్తుచేశారు. పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్ గాంధీని పేర్కొన్నారు.మన దేశంలో ఐటి రంగాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదని కొనియాడారు. పోలియో మహమ్మారిని అరికట్టేందుకు శక్తివంచన లేకుండా పనిచేసిన ఘనుడు రాజీవ్‌గాంధీ అని కీర్తించారు. యువకులకు ఓటు హక్కును కల్పించి ప్రజల్ని చైతన్యవంతులుగా చేసిన మహనీయులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సి.విశేషారెడ్డి, పిసిసి సభ్యులు తలారి. బాలసుధాకర్, గంధం. యుగంధర్, సిటీ అసెంబ్లీ ఇంచార్జ్ ఫయాజ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ పప్పర్తి గణేష్ బాబు,జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నం.లత, ఐఎన్.టీ.యు.సి అధ్యక్షు డు చంద్రశేఖర్ రెడ్డి,ఎస్సీ సెల్ ఛైర్మన్ కలిమేలిపవన్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జీ షేక్.హుస్సేన్ భాషా,సిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి.రాజేష్ రెడ్డి,నగర మహిళా అధ్యక్షురాలు మంజుల,మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్.ఫజులుద్దీన్, మండల అధ్యక్షులు బిట్రా. కిషోర్ బాబు, నక్రంభాక మోహన్ పాల్గొని జయప్రదం చేశారు.

నేటి నుండి రెండు రోజులు నేదురుమల్లి పర్యటన

విశాలాంధ్ర-రాపూరు:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ప్రత్యక్ష ప ర్యవేక్షణలో స్థానికులు ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసనమండలి సభ్యులు మేరిగ మురళీధర్, రాపూరు మండల ప్రముఖులు, సుదీర్ఘ రాజకీ య కుటుంబ సభ్యులు, బాబాయి అబ్బాయి అయిన ఎఎంసి మాజీ చైర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి, పాప కన్ను దయాకర్ రెడ్డి, మండల సీనియర్ వైసిపి నాయకులు శ్రీకి రెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకిరెడ్డి, శశిధర్ రెడ్డి రెండు రోజుల పాటు సోమవారం, మంగళవారం, రాపూరు మండలంలో పర్య టించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రాపూరు మేజర్ పంచాయతీ లోని సచివాలయం 3 పరిధిలోని మసీదు పేట, ఇందిరమ్మ కాలనీ, మద్దెల మడుగునందు, మంగళవారం రోజున రామిరెడ్డిపల్లి, నవాబు పేటఎస్టి కాలనీ, నవాబుపేట, నవాబుపేట ఎస్సీకాలనీ ప్రాంతా లలో పర్యటించ నున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ పర్యటనకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ముఖ్యంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడి యా కు ప్రత్యేక ఆహ్వానం అని రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జీ డి. ఎల్.నారాయణ రెడ్డి పేర్కొన్నారు.